# నిషిద్ధ ద్వారాలు

వేములపల్లి మోహనరావు
పి. వి. కృష్ణారావు



'నెక్స్ట్ మీరు రండమ్మా' అన్నాడు కాంపౌండర్.

కర్టెన్ కున్న చిరుగంటలు మృదువుగా మోగాయి. వాష్‌బేసిన్‌లో చేతులు కడుక్కుంటున్న డాక్టర్ ప్రసాద్ గుమ్మం వైపు తిరిగాడు. యధాలాపంగా చూసిన అతని చూపులు యధాతధంగా నిలచిపోయాయి.

చీకటి ఆకాశంలో చుక్కల్ని కరిగించి పోతపోసిన పుత్తడి శిల్పం.

నల్లటి చీరమీద నక్షత్రాలు కంటి వెలుగులై ఒంటి బంగారురంగుని ద్విగుణీకృతం చేస్తుంటే, చేతులు రెండూ జోడించి 'నమస్తే' అందామె.

'నమస్తే. రండి. కూర్చోండి.'

పొందిన స్త్రీత్వానికి నిర్వచనం. గాంభీర్యత పరిపూర్ణ వ్యక్తిత్వానికి నిదర్శనం. ఆ రెండూ ఆమె రూపాన్ని డామినేట్ చేస్తున్నాయి.

'నా పేరు మానస' అందామె అతని కళ్ళలోకి చూస్తూ. ఎదుటివాడి శక్తిని అంచనావేసే చూపు. ఆత్మవిశ్వాసం ఎంతో పుష్కలంగా ఉంటే తప్ప సాధ్యపడని చూపు.

'గ్లాడ్ మీటింగ్ యూ. చెప్పండి' అన్నాడతను తనని తాను సర్దుకుంటూ.

'వెల్....' చిన్న పాజ్.

'నా సమస్య చాలా వ్యక్తిగతమైనది. వివరణకు టైం తీసుకుంటుంది. చెప్పడానికి నాకూ వినడానికి మీకూ సరైన మూడ్ కావాలి. నాలుగు గోడల మధ్య అది వీలుకాదని నా అభిప్రాయం 'మీకు, నాతో బయటకు రావడానికి ఎప్పుడు కుదురుతుంది?'

డెస్క్ క్యాలెండర్లో పేజీలు తిరగేశాడతను. వారం రోజుల వరకూ గంటకొకటి చొప్పున అపాయింట్‌మెంట్లు నిర్ణయమై ఉన్నాయి.

'ఈ రోజు సాయంత్రం నాలుగు గంటలకు మీకు వీలవుతుందా?' అడిగాడు.

'ష్యూర్ ఇట్ సూట్స్ మీ.'

'ఓకే దెన్. ఫోర్ ఇన్ ది ఈవెనింగ్.'

'రైట్. ఆ టైంకు నే నిక్కడికి వస్తాను. థాంక్యూ డాక్టర్' లేచిందామె. ఓ శ్రావ్యమైన గీతంలోని చివరి చరణంలా మంద్రంగా మాయమైంది, కర్టెన్ గంటల ముక్తాయింపుతో.

క్యాలెండర్‌లో నాలుగుగంటల కెదురుగా వున్న 'ఎంపీ గారి బర్త్‌డే' మీద అడ్డంగా రెండు గీతలు గీశాడతను. టూ హెల్ విత్ ద ఎంపీ. జీవితంలో ముఖ్యమైనవి ఇంకా చాలా ఉన్నాయి.

* * *

వెన్నెల్లో తడుస్తున్న సముద్రం. ఒడ్డున తెల్లగా విరిగే అలలు. కేవలం వారిద్దరి కోసమే ప్రకృతి ఏరాట్టు చేసిందా అన్నంత అద్భుతమైన అమరిక.

'ప్రపంచంలో మనిషికి కావలసినవన్నీ నాకు ఓ పాలు ఎక్కువే ఉన్నాయి డాక్టర్.' అతనివైపు చూసిందామె.... ఓ క్షణం మౌనం.

'గో ఎహెడ్. మీరు ఎఫెక్టు కోసం ఆగక్కర్లేదు. సైకాలజిస్టులకు కావలసింది నాటకీయత కాదు.... అయామ్ సారీ.... నో అఫెన్స్ ఇంటెండెడ్. మీ భావాలు నిరంతరంగా ప్రవహిస్తున్నప్పుడే మాకు కావలసిన పాయింట్లు రాబట్టుకోగలుగుతాం. నిజానికి మీ సమస్యలకు జవాబులు మీకు తెలియకుండానే మీ అభిప్రాయాలద్వారా వ్యక్తమవుతాయి. మేము చేసేదల్లా వాటిని కొంచెం రిఫైన్‌చేసి మీకు అర్థమయ్యే పద్ధతిలో మీ ముందుంచడమే. నా రియాక్షన్ కోసం చూడకండి. ప్లీజ్ ప్రొసీడ్.'

మళ్ళీ మొదలు పెట్టడానికి కొద్దిగా టైం తీసుకుందామె. 'నాకు ఇరవై రెండో

ఏట పెళ్ళయింది. మాకు స్వంత ఇల్లుంది. ఇద్దరు ముచ్చటైన పిల్లలు వున్నారు. ఆయన చాలా మంచివారు. గౌరవప్రదమైన ఉన్నతోద్యోగంలో ఉన్నారు. ఒక్క కథలు వ్రాయడం మినహాయించి వ్యసనాలేమీ లేనివారు...,

కెరటాల నేపథ్య సంగీతాన్ని ఆమె గొంతు మధురంగా అధిగమిస్తోంది.

* * *

కారు డోర్ తెరచి పట్టుకున్నాడతను. ఆమె కూర్చుంది. జీరాడుతున్న చీర కొంగు తలుపు మధ్య పడకుండా జాగ్రత్తగా సర్ది డోర్ వేశాడు.

దీపాల వెలుగులో గజిబిజిగా మనుషులు. వాహనాలు.

'సో.... వెన్ వియార్ మీటింగ్ నెక్ట్స్' అడిగాడతను డ్రైవ్ చేస్తూ.

'నేను చెప్పడానికింకేమీ మిగల్లేదు. మీరు చెబితే వినడానికే మీ దగ్గర కొచ్చేది.'

'నో....నో....ఒక్క మీటింగ్‌లో వ్యక్తిగతమైన సమస్యల్ని అవగాహన చేసుకోవడం, సరైన పరిష్కారం వెదుక్కోవడమనేది అసంభవమైన విషయం. నేను మిమ్మల్ని పూర్తిగా అర్థం చేసుకోనేంతవరకూ మన మిలా కలుస్తూనే ఉండాలి.'

'అయితే మీరే ఫిక్స్ చేయండి.'

కారు ఊళ్ళోకి ప్రవేశించింది.

'శనివారం మధ్యాహ్నం మీరు మొగల్‌రూంకు వస్తున్నారు, లంచ్‌కి.... నా గెస్ట్‌గా.'

'ఒకే....డన్. అండ్ థాంక్స్ ఫర్ ద లిఫ్ట్ డాక్టర్.'

'మోస్ట్ వెల్‌కం... గుడ్‌నైట్.'

'గుడ్‌నైట్.'

* * *

కాలింగ్ బెల్ చైమ్స్ పేరుకున్న నిశ్శబ్దాన్ని తరంగాలుగా విడగొట్టాయి. బటన్‌మీద చెయ్యి తీసి టైం చూసుకున్నాడు ప్రసాద్. పదీ ఇరవై.

తలుపు తెరుచుకుంది.

'అబ్బ ఇప్పటిదాకా ఎక్కడికెళ్ళారండీ.' అందామె విసుగ్గా భర్తను చూస్తూ. పగలంతా పనులతో సతమతమై ఇంటికొచ్చిన మొగుణ్ణి గుమ్మంలో అడగవలసిన మొదటి ప్రశ్న అది కాదని గుర్తించే వరకూ, ఓ కరణేషు మంత్రీ, పెళ్ళి చేసుకోకు.

ఆమెను దాటుకుంటూ వెళ్ళి సోఫాలో కూలబడి షూస్ విప్పుకుంటున్నాడు.

'అడుగుతుంటే అలా సమాధానం చెప్పకుండా వెళ్ళిపోతారేమిటి' అందామె అతని ముందుకొచ్చి నిలబడి నడుంమీద చేతులుంచుకుని.

నువ్వడిగిన ప్రశ్న భర్త మెదడుకు చేరి, నీకు అర్థమయ్యేలా సమాధానం తయారు చేసుకుని నీకు చెప్పేంతవరకు ఆగే సహనం లేకపోతే, ఓ క్షమయా ధరిత్రీ, భార్యవి కాకు.

ఫ్రిడ్జ్ తెరచి మంచినీళ్ళ సీసా ఒకటి పైకెత్తి తాగసాగాడతను.

'అసలు నేనంటే మీకంత నిర్లక్ష్యం ఏమిటి? దీనికెందుకు జవాబు చెప్పాలి అనేగా.'

మంచినీళ్ళు నోట్లో ఉండగా మాట్లాడటం అసంభవం అనే విషయం అర్థమయ్యేవరకూ, ఓ కార్యేషు దాసి, గృహిణివి కాకు.

టై ఊడదీసి షర్ట్ బటన్స్ విప్పుకుంటున్నాడతను.

'ఎక్కడైనా ఫోంచేసే వచ్చారా, లేకపోతే దానికి మాత్రమే ఇల్లు గుర్తొచ్చిందా?'

బిచ్చగాడిని సైతం ఆదరించి అన్నం పెట్టే, ఓ భోజ్యేషుమాతా, కట్టుకున్నవాడు, వాడికన్నా ఓ మెట్టు ఎక్కువే నన్న ఆలోచన నీకు వచ్చేవరకూ ఇల్లాలివి కాకు.

స్నానంచేసి అలసటగా మంచంమీద వాలాడతను.

భార్య అంటే బాధ్యత.... ఆమెకు లభించవలసిన ఆదరణ, గౌరవం అంతేనా? అంతవరకేనా?

మనసునీ, శరీరాన్నీ కూడదీసుకున్నాడు.

ఫర్‌గెట్....ఫర్‌గెట్ ఎవ్విరిథింగ్.. ఫర్‌గివ్ ఎవ్విరి థింగ్. అటువైపు తిరిగి ఆమె నడుంమీద చెయ్యివేశాడు.

విసిరికొట్టిందామె. 'ఏమున్నా లేకపోయినా దీనికి మాత్రం తయారు. పెళ్ళాం అవసరం కేవలం పడగ్గదిలోనే....ఛీ....ఏం మనుషులో' పాలరాతి శిల్పాలు ఎంత అందంగా ఉన్నా శృంగారానికి పనికిరావు, ఆడతనం అనేది అవయవాలక్కాదు, మనసు కుండాలి అనే ఇంగితజ్ఞానం లేనంతవరకూ, ఓ శయనేషు రంభా, ఎవడికీ అర్ధాంగివి కాకు.

* * *

టేబుల్‌కీ కుర్చీకీ మధ్య ఆమె నిలబడ్డ తర్వాత, ఆమెకు అనువుగా కుర్చీని జరిపి 'అర్ యూ కంఫర్టబుల్' అని అడిగాడతను.

'ఓ....ఎస్....థాంక్స్....'

వెయిటర్ మెనూ తెచ్చాడు.

'ఏం తీసుకుంటారు?'

'యువర్ ఛాయిస్ '

నా అభిరుచులు మీకు సరిపడకపోవచ్చుగా.'

'అభిరుచులు కలిసినా కలవకపోయినా ఆధారపడడాన్ని మించి ఆడదానికి ఆల్టర్నేటివ్స్ ఏమున్నాయి'

'మైండ్.. టేకిట్ ఈజీ.... టేకిట్ ఈజీ___' అన్నాడతను కొంచెం కంగారుగా. ఆమె చిన్నగా నవ్వింది. బేరర్ ఆర్డర్ బుక్‌చేసుకెళ్ళాడు

'మీది చాలా మైనర్ కంప్లెయింట్ మానసా... పాల్పిటేషన్స్... ఒక్కోసారి ఎమోషనల్ రీజన్స్ ఉండవచ్చు దానికి,

మీ భర్త మిమ్మల్ని తక్కువగా చూస్తారనీ, పట్టించుకోరనీ మీరనుకుంటున్నది యాన్ ఎలివేటేడ్ ఇల్యూజన్. సామాజిక ప్రగతిలో మాతృస్వామిక వ్యవస్థ పతనమై పితృస్వామిక వ్యవస్థకు చోటిచ్చింది. అప్పటి వరకూ వివాద రహితంగా సాగిన జీవనక్రమం తారుమారై పురుషాధిక్యతకు నాంది పలికింది. అవకాశరాహిత్యం స్త్రీని ఉన్న చోటే ఉంచేస్తే మగవాడు మాత్రం, దొరికిన అవకాశాల్ని పూర్తిగా వినియోగించుకు స్త్రీ మగవాడి కాంప్లెక్స్ పట్ల ఈర్ష్యాసూయలు పెంచుకుని అతనికి ముద్దుగా పెట్టిన పేరే మేల్ చావినిస్టిక్ పిగ్'

వెయిటర్ జాగ్రత్తగా వడ్డించి వెనక్కి వెళ్ళిపోయాడు.

బేరర్ ప్లేటు తీసుకొచ్చి వారి ముందుంచాడు అతడు ఆమె ప్లేటు అంచులు ముట్టుకుని చూశాడు.

'ఏమిటి' అడిగిందామె.

'ఏంలేదు.... వేణ్ణీళ్ళతో కడిగాడో లేదోనని చూస్తున్నాను.'

'ప్లీజ్....' అన్నాడతను తినడం ప్రారంభించమన్నట్టు. మూడు నిమిషాలు గడిచాయి.

'మరి మీరు స్త్రీకింత గౌరవం ఎందుకిస్తున్నారు?'

'ఎంత?, అన్నాడతను

'సింపుల్ థింగ్స్.... కారు డోర్ తెరవడం దగ్గర్నించీ మీ ప్రతీ చిన్న గెశ్చర్ స్త్రీ అహాన్ని ఎంతో సంతృప్తి పరిచేదిగా ఉంది.'

'వెల్....దటీజ్ డ్యూటూ ఏ ఫీలింగ్ ఆఫ్ బిలాంగింగ్. ఆత్మీయత పెరిగినప్పుడు అవన్నీ అసంకల్పిత చర్యలు.'

'మీ భార్య చాలా అదృష్టవంతురాలు'

'రియల్లీ..' ప్రశ్నార్థకంగా అంటూ నవ్వాడతను.

భోజనం పూర్తయింది. ఫింగర్ బౌల్లో అందంగా కదుల్తున్న ఆమె పొడుగాటి వేళ్ళను చూస్తూ ఉండిపోయాడతను కాసేపు.

'ఎనీ డిజర్టర్స్.'

'నో థాంక్స్. అయామ్ డైట్ కాన్షస్' అందామె.

'బేరర్....అవర్ చెక్ ప్లీజ్.'

* * *

నీళ్ళనీ, నింగినీ కలిపేసిన చీకట్లో శబ్దాలు తప్ప ఆకృతులు కనిపించడం లేదు.

'ఐ లవ్ యూ డాక్టర్' అందామె.

అటువైపు నుండి నిశ్శబ్దం.

'డాక్టర్ ఐ లైక్ యూ వెరీమచ్. ఐ రియల్లీ మీన్ ఇట్' తను పణంగా



పెడుతున్నది, తన ఆత్మనీ తన అహాన్నీ అని ఆమెకు తెలుసు.... అతనేమంటాడో నన్న టెన్షన్.

'మీకు తెలుసు. నేను పెళ్ళయిన వాణ్ణి.... ఇద్దరు పిల్లల తల్లి మీరు....'

వాక్యాన్ని మొదలు పెట్టినప్పుడు అతనికి ముగింపు తెలియదు. ఇక ముందుకు వెళ్తే ఆమెను తృణీకరించడం అవుతుందనే స్పృహ కలిగి మధ్యలో ఆపేశాడు.

'నేను మీ నుండి ఏమీ ఆశించడం లేదు.' అప్రయత్నంగా ఆమె నాలుక చివరినుంచే ఉరికిన అబద్ధం....

ఆమెకు తెలుసు తన అణువణువూ అతన్ని కోరుతుందని.

'మీరు ఊరు వెళ్ళి రండి ముందు.... తిరిగొచ్చాక మన నెక్స్ట్ సెషన్‌లో....'

'అయామ్ సారీ ఇఫ్ ఐ హర్ట్ యువర్ ఫీలింగ్స్ డాక్టర్.'

తను మాట మార్చడాన్ని ఆమె అంత సులువుగా గ్రహిస్తుందనుకోలే దతడు.


'నో.... నో.... నాటెటాల్.'

ఆమె దిగింది.... కారు ముందుకు కదిలింది.

* * *

విశృంఖల నృత్యం చేస్తున్న తన ఆలోచనల్ని నిస్సహాయంగా గమనించడం తప్ప అతనేమీ చెయ్యలేక పోతు న్నాడు. ఒక్కసారిగా తన చైతన్య స్రవంతికి ఆమె కేంద్రబిందువు ఎలా కాగలిగింది. ఎందుకు తన చూపులు అందరిలోనూ ఆమెనే వెదుకుతున్నాయి! రెస్ట్‌లెస్‌నెస్ న్యూరాటిక్ అండ్ అబ్‌సెసివ్ అనిపించేటంత రెస్ట్‌లెస్‌నెస్.

ఆమె తనను తాను నివేదించుకుంటు న్నప్పుడు, తనకు వృత్తిపరంగానూ ఉన్న లక్ష్మణరేఖలు నాలుగు పక్కలా




అడ్డొచ్చి.... అ తర్వాత తనకేమైంది?... తన శరీరం_మనసూ ఆమెనే ఎందు కంత తీవ్రంగా కోరుకుంటున్నాయి! అప్పటి వరకూ అందమైన తెలివైన పేషంట్‌గా మాత్రమే తను గుర్తించిన మానస, ఒక్కసారిగా ప్రణయ ప్రళయ ప్రభంజమై తన నెలా చుట్టుముట్ట గలిగింది.

ఇన్నాళ్ళ ప్రేమరాహిత్యం, మనో గత కాంక్షలు, శారీరక వాంఛలు, అన్నీ ఒక్కుమ్మడిగా తనను వశపర్చుకుని, తన మనసు మీద చలాయిస్తున్న నియం తృత్వాన్ని తనేం చేయలేడా.... అంత నిస్సహాయుడా తను!

మానస సమస్యను అర్థంచేసుకునే ప్రయత్నంలో అప్రయత్నంగా తను ఆమెతో ఏర్పరుచుకున్న సామరస్యానికి పర్యవసానమా ఇది!

తనకు ఆడవాళ్ళంటే ఎంతో గౌరవం. తన తల్లి ఆడది గనక. హఠాత్తుగా భార్య గుర్తొచ్చిం దతనకి. కాఠిన్యత ఒక్కటే, తన జడత్వానికి కారణం అని ఆమె ఎప్పటికి తెలుసుకుంటుంది. ఆమె సమక్షంలో మౌనాన్ని మించిన స్పందనా, నటనా అతని కసాధ్యమన్న విషయం ఆమె ఎప్పటికి అర్థం చేసుకుంటుంది!

మానసతో అతను అనేకసార్లు అన్నాడు, వైవాహిక జీవితంలో ఏదో ఒక స్థాయిలో రాజీ తప్పదని. కానీ ఈ రాజీయే దంపతుల్ని రాగరహితుల్ని చేస్తుందా?

ఆమే, తనూ, ఒకరిలో ఒకరు లీనమై, ఆమె తన భర్తనీ, ఇటు తను తన భార్యనీ వంచిస్తూ.... లేదా.... తమ తమ వైవాహిక బంధాలను తెంచుకుని పిల్లలకు దూరమై....

ఈ రెండు మార్గాల్లోను ఏదీ సరి పడదు తనకి.

మనుషులు ఉద్దేశ్యపూర్వకంగానే తమ విలువల్ని నిర్ణయించుకోవాలి .... తను నిర్ణయించుకుంటాడు.

* * *

సందేహిస్తున్నట్టు, ఆమె అడుగులు వేగం తగ్గాయి.

'రండి ' అన్నాడు ప్రసాద్ నవ్వుతూ. మానస కూర్చుంది అతని కెదురుగా.

'ఈ వారం రోజులూ మీ గురించి ఆలోచిస్తున్నాను. ఆ రోజు నా మాటల్ని మీరు తిరస్కారం అనుకోలేదు గదా!'


ఆమె అడ్డంగా తల ఊపి అంది.

'లేదు. కానీ మీతో ఆ మాట అన డానికి నేను ఎన్నో రోజులు ఆలో చించాను. ఇద్దరు పిల్లల తల్లి నన్ను స్పృహ ఉండీ, మీతో ఆ మాట చెప్ప కుండా నిగ్రహించుకోవడం నావల్ల కాకపోయింది. మీ రంటే నా కున్న ఆత్మీయతనూ, గౌరవాన్ని వ్యక్తం చేయడానికి నా కింతకంటే.... నన్ను నేను అర్పించుకోవడం కంటే.... వేరే పద్ధతి తోచలేదు....'

బలవంతంగా ఆమె నుండి చూపులు మరల్చుకున్నాడు ప్రసాద్..అంత అంద మైన స్త్రీ కోరివస్తే తను కాదంటున్నాడు పాపం. పాపం అనేది కేవలం భౌగోళికమే అయి, దానికి ఆధ్యాత్మిక చింతన ముడిపడి ఉండకపోతే, సమాజం 'పాపం' అనే పదాన్ని అసలు కనిపెట్టి ఉండకపోతే....ఎంత బాగుండేది!

'ఐ లైక్ యూ మానసా!' మీరంటే నాకెంతో బాధ్యతఉన్నట్టు అనిపిస్తోంది. మన సంబంధాలు దారి తప్పగూడదు. మనం అతిక్రమించలేని హద్దులు కొన్ని ఉన్నాయి. నలుగురి గురించి కాదు.... మన అంతరాత్మ గురించి.

నడి వయసు ప్రేమ మిగితా జీవి తాన్ని హాయిగా గడపటానికి ఉపయోగ పడాలి గానీ బ్రతుకుల్ని అస్తవ్యస్తం




చేయడానికి కాదు.... మనం తెరవాలను కుంటున్న తలుపుల్ని సమాజం ఏనాడో శాశ్వతంగా మూసేసింది. అయినా మొండిగా ముందుకు సాగినవారు ఎలా పతనమయ్యారో చరిత్ర చెబుతోంది.

"జీవితానికి మారుపేరు రాజీ.... ఆ రెండూ అవినాభావాలు. రాజీ పడట మనేది ఊపిరి బంధించినంత కష్టమైనా, ఊపిరి పీల్చినంత సహజం. లెటజ్ కాంప్రమైజ్. ఆల్ ద బెస్ట్.' అత నామె చేతిని అందుకుని మృదువుగా పెదవుల కానించుకుని వదిలేశాడు.

ఆమె ఎంత మాత్రమూ గిల్టీగా ఫీలవలేదు.

అంత విచక్షణాపరుడూ, సంస్కారీ కాబట్టే తను అతనికి దగ్గర కావాలను కుంది. ఆమె కోరింది మనసుల ఐక్యతో, శరీరాల సాన్నిహిత్యమో ఆమెకే తెలియదు. యవ్వనపు తొలిదినాల ప్రగాఢ వాంఛలు ఒక్కసారిగా మళ్ళీ జాగృతమై తనను విచలితురాల్ని చేస్తే అతను, తనని తాను నిలదొక్కుకునేలా చేశాడు.

సరైన వైద్యుడి కతను నిర్వచనం.

కృతజ్ఞతతో, ఆరాధనతో, కళ్ళు తడిసి, ఆమె చూపులు ప్రకాశవంత మయ్యాయి.

మెరుగు కంటె జోళ్ళు గిరజాలు సరదాలు
భావకవికి లేని వేవికావు
కవితయందు తప్ప గట్టివాడన్నింట
విశ్వదాభిరామ వినురవేమ

—కృష్ణశాస్త్రి